క్లుప్తంగా

కారంచేడు ఎస్సై బదిలీ

కారంచేడు: కారంచేడు ఎస్ఐ వీ వెంకట్రావును బాపట్ల వీఆర్‌కు పంపిస్తూ ఎస్పీ నుంచి శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి. గత రెండేళ్లుగా ఆయన కారంచేడులో విధులు నిర్వహించారు. ఆయన స్థానంలో బాపట్ల వీఆర్‌లో ఉన్న ఎస్‌కే ఖాదర్‌బాషాను కారంచేడు ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. బాపట్ల, చీరాల ప్రాంతాల నుంచి కారంచేడు మీదగా సాగే అనేక అక్రమ రవాణాలపై నూతనంగా బాధ్యతలు తీసుకుంటున్న ఎస్ఐ ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో పాల్గొన్న పీడీ, అధికారులు

అద్దంకి రూరల్: మండలంలోని 2024–25 ఆర్థిక సంవత్సరానికి 26 గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీడీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రూ. 11 కోట్లతో ఉపాధి పనులు జరిగినట్లు వివరించారు. జరిగిన పనుల గురించి ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్‌లను వివరణ కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య పాల్గొన్నారు.

కార్మికులకు పే స్లిప్‌లు ఇవ్వాలి



మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

అద్దంకి: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు పే స్లిప్‌లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశాడు. శుక్రవారం ఆయన చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ఉపాధిహామీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన రోజుకి రూ.307 వేతనం కార్మికులకు ఇవ్వాలని, కార్మికులు అవగాహన చేసుకునే అవకాశం ఉన్న పేస్లిప్‌లు ఇవ్వాలన్నారు.
గతంలో మాదిరిగా వేసవి అదనపు అలవెన్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రోజు వేతనం రూ.600 పెంచాలని, ఏడాది కాలంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. రాబోయే కాలంలో ఈ సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కార్మికులు చట్టాన్ని కాపాడుకునే పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్రం, రాష్ట్రంలో పాలన గాడితప్పిందని విమర్శించారు. కార్యక్రమంలో ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖపై అపోహలు తొలగించాలి



మార్టూరులో రెవెన్యూ వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



పంగులూరులో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ సింగారావు

● వేడుకగా రెవెన్యూ డే

జే.పంగులూరు: రెవెన్యూ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి రైతులకు, సామాన్య ప్రజలకు నమ్మకం పెంచే విధంగా ఉండాలని.. సేవా దృక్పథం కలిగి ఉండాలని తహసీల్దార్ పీ సింగారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమయానుకులంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రెవెన్యూ సేవలను అందించేందుకు విధిపట్ల నిజాయితీ, నిష్ఠతో పనిచేయాలన్నారు. అనంతరం సిబ్బందితో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

■ కొరిశపాడులో తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీటీ మెహతాజ్, కార్యాలయం సిబ్బంది, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి..

కారంచేడు/పర్చూరు(చినగంజాం)/మార్టూరు: మార్టూరులో తహసీల్దార్ టీ ప్రశాంతి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది తమ కార్యాలయం ముందు ఫ్లెక్సీతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డిటీ నాగలక్ష్మి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

■ గ్రామాల్లో ఎదురయ్యే రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దారు జీ నాగరాజు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అన్ని శాఖల సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో డీటీ అనిత, ఆర్ఐ జగదీష్, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



యద్దనపూడిలో మాట్లాడుతున్న తహసీల్దార్ రవికుమార్

■ రెవెన్యూ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పర్చూరు తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. రెవెన్యూ దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయం ఆవరణలో 1బీ అడంగల్, పహాణి, ఆర్‌ఎస్‌ఆర్ తదితర రెవెన్యూ పుస్తకాలు, రికార్డులను బహిరంగంగా ప్రదర్శించి వాటి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కార్యాలయం నుండి బొమ్మల సెంటర్ వరకు ప్లకార్డులు ధరించి ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది చేత నిస్వార్థ సేవ చేస్తామంటూ తహసీల్దార్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీ సుధారాణి, ఎలక్షన్ డీటీ మాధవీలత, మండల సర్వేయర్ సురేష్, వీఆర్వోలు యార్లగడ్డ శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, గోవిందరెడ్డి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

■ చినగంజాంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ డే సందర్భంగా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు.
అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ, ఆర్ఐ, గ్రామ రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

■ రెవెన్యూ సేవలను ప్రజలకు సులభతరంగా అందించడానికి రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని.. ప్రజల్లో రెవెన్యూ శాఖపై ఉన్న అపోహలను తొలిగేలా ప్రతి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని యద్దనపూడి తహశీల్దారు కాకి రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కారంచేడులో రెవెన్యూ డే వేడుకల్లో తహసీల్దారు, సిబ్బంది



కొరిశపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది



రెవెన్యూ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

కూటమిపాలన అంతా అసంతృప్తులే



ఎంపికైన గ్రామ, బూత్ కమిటీ సభ్యులతో మండల కన్వీనర్

బల్లికురవ: కూటమి పాలన ఏర్పడి ఏడాది పూర్తయింది.. ఇచ్చిన హామీలు నేరవేర్చనందున యువత, మహిళలు, రైతులు అసంతృప్తిలోనే ఉన్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కొత్తూరు, జమ్ములమడక కాలనీలో పార్టీ గ్రామ బూత్ కమిటీ, సభ్యులను ఎకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన నెలకు రూ. 3 వేలుల భృతి తక్షణమే చెల్లించాలన్నారు. భృతి చెల్లింపుపై ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట యువత పోరు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టారని చెప్పారు. ఈ నిరసన కార్యాక్రమానికి యువత గ్రామాల వారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. పాలకులు, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలంతా మా నమ్మకం నువ్వే అంటూ జగన్ వెంటే నడుస్తున్నారని కృష్ణబాబు వివరించారు. కొత్తూరు గ్రామ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షుడుగా చక్కెర హనుమారెడ్డి, యరగర్ల ఏసురత్నం, బూత్ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షుడు హంసావత్ రంగానాయక్, బొజ్జా వీరాంజనేయులు, మరికొంత మంది సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు మక్కెన రవిబాబు, ఏ సతీష్, గెల్లా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు ఎస్సై బాధ్యతల స్వీకరణ

పర్చూరు(చినగంజాం): పర్చూరు ఎస్ఐగా జీవీ చౌదరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో వీఆర్‌లో ఉన్న జీవీ చౌదరి బదిలీపై పర్చూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. గతంలో నియోజకవర్గంలో యద్దనపూడి, పర్చూరులో విధులు నిర్వహించిన ఆయన జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు తిరిగి పర్చూరు ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన జీ మాల్యాద్రి బాపట్ల వీఆర్‌కు బదిలీ అయ్యారు.

చెత్త సేకరణ తప్పనిసరి

అద్దంకి: గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణతో వర్మీ కంపోస్టు ఎరువునను తయారు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో వీ ఎస్ ప్రసాదరావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ యేగా డే సందర్భంగా సచివాలయ పరిధిలోని రిజిస్టర్ చేసుకున్న వారిని యేగా డే కార్యక్రమానికి నేటి సాయంత్రం ఆరు గంటలకు తీసుకు రావాలని చెప్పారు. జూన్ 25న నీరు–మీరు కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎస్‌డబ్ల్యూ పీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌కు మరమ్మతులు



మరమ్మతులు పూర్తి చేసిన రైల్వే ట్రాక్

సాక్షి ఎఫెక్ట్..

చినగంజాం: మండలంలోని మున్నంవారిపాలెం రైల్వే ట్రాక్‌పై రాళ్లు లేచి ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సాక్షి దినపత్రికలో ఈ నెల 7వ తేదీన 'గేటు దాటేదెలా సారూ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. రైల్వేగేటు వద్ద డౌన్ లైనులో మరమ్మతులు చేసేందుకు సిబ్బంది తవ్వారు. ట్రాక్ తవ్విన ప్రాంతంలో సిబ్బంది రెండు నెలలు వరకు దానిని పూర్తిస్థాయిలో పూడ్చకపోవడంతో గులకరాళ్లు లేచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నెలలు గడుసున్నా ప్రజల సమస్యలను రైల్వే అధికారులు గుర్తించకపోవడంతో సాక్షి సమస్యను వెలుగులోకి తీసుకొని వచ్చింది. స్పందించిన అధికారులు రైల్వే ట్రాక్‌కు మరమ్మతులు నిర్వహించి ప్రజలకు ఏర్పడిన అసౌకర్యాన్ని తొలిగించారు. అదే విధంగా తూర్పు వైపు గేటులోనికి ప్రవేశించేందుకు ఉన్న మార్గంలో ఇబ్బందిగా మారిన సిమెంట్ ఫ్లాట్‌ఫాంను కూడా లెవెలింగ్ వేసి సరి చేస్తే వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం



ఈపురుపాలెంలో యోగా విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

చీరాల టౌన్/వేటపాలెం: ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం వలన మానసిక రుగ్మతలు తొలగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని విశ్రాంత ఆర్మీ హవల్దార్ గోలి దేవేంద్రనాథం సూచించారు. జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని ఈపురుపాలెంలో విద్యార్థులు యోగా విన్యాసాలతో పాటుగా యోగా విశిష్టతలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే యోగా చేయడం వలన మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలగడంతో పాటుగా ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
– వేటపాలెం స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె జగదీష్‌బాబు మాట్లాడుతూ యోగాతో ఏకాగ్రతను సాధించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డీ జ్యోతి స్వరూప్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వీ రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



పర్చూరులో యోగాపై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్

రహదారిని కాపాడాల్సిన బాధ్యత ప్రజలది

బల్లికురవ: లింకురోడ్డు ధ్వంసం కాకుండ కాపాడాల్సిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలదేనని పంచాయతీరాజ్ ఏఈ కె. మాధవ్ పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక నిధులు రూ.3 కోట్లతో అభివృద్ధి పరుస్తున్న చెన్నుపల్లి–వైదన లింకురోడ్డును శుక్రవారం ఏఈ బృందం పర్యవేక్షించారు. జంగిల్ క్లియరెన్స్ ఎర్త్ వర్క్, వెట్‌మిక్స్ ఆ తదుపరి తారువేసే పనులు తుది దశకు చేరాయని ఏఈ తెలిపారు. అంచనాల ప్రకారం ప్రమాణాల మేర పనులు జరుగుతున్నాయని నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు కొలతలు తీస్తున్నట్లు చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఈ రోడ్డు పైకి దమ్ము చక్రాల ట్రాక్టర్‌లు వస్తే దెబ్బతింటుందని, దమ్ము చక్రాలను ట్రాక్టర్ యజమానులు పొలం వద్దకు తీసి అమర్చుకోవాలని ఏఈ కోరారు.



తారురోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఏఈ

సహ చట్టం బోర్డులో పేర్లు మార్చరా ?





పాత అధికారుల పేర్లతో దర్శనమిస్తున్న ఎంపీడీవో కార్యాలయం, చీరాల ఎస్టీవో కార్యాలయల బోర్డు

చీరాల టౌన్: అది మండల పరిషత్ కార్యాలయం. నిత్యం వందలాది మంది ప్రజలు వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం అర్జీలు, వారికి కావాల్సిన సమాచారం కోసం సమాచార హక్కు చట్టం దరఖాస్తులు అందిస్తుంటారు. అయితే చీరాల ఎంపీడీవో కార్యాలయం సహ చట్టం బోర్డులో మాత్రం ఇంకా గతంలో పనిచేసి వేరే ప్రాంతానికి బదిలీ అయిన అధికారుల పేర్లే దర్శనమిస్తుండటం ఇందుకు నిదర్శనం. అప్పీల్లేట్ అధికారిగా ప్రస్తుత ఎంపీడీవో శివన్నారాయణ పేరుకు బదులుగా గతంలో ఎంపీడీవోగా పనిచేసి గుంటూరు జిల్లాకు బదిలీ అయిన శివసుబ్రమణ్యం పేరునే ఉంచారు. అలానే పౌర సమాచార అధికారిగా ప్రస్తుతం వెంకటస్వామి విధులు నిర్వహిస్తుండగా చీరాలలో పనిచేసి గత నెల ఉద్యోగ విరమణ చేసిన పీవీ ఎస్ఎస్ శర్మ పేరును మాత్రం అలానే ఉంచారు. మండల పరిషత్ అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో సమాచార హక్కు చట్టాన్ని ఏ మాత్రం గౌరవిస్తున్నారో అర్థంచేసుకోవచ్చు. అలానే చీరాల ఉపఖజానా కార్యాలయం ద్వారా ఆరు మండలాల ఉద్యోగులకు జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు ఫించన్లు, ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలను అందించే ఉపఖజానా కార్యాలయం సహ చట్టం బోర్డులో మాత్రం బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన అధికారుల పేర్లే ప్రదర్శించడం గమనార్హం. చీరాల ఉపఖజానాధికారిగా దేవిరెడ్డి రమణారెడ్డి విధులు నిర్వహిస్తుండగా పౌర సమాచార అధికారిగా చీరాల నుంచి వెంకటగిరికి బదిలీ అయిన సయ్యద్ నిజాముద్దీన్ పేరునే సహ చట్టం బోర్డులో పొందుపర్చారు. సాదారణంగా అప్పీల్లేట్ అధికారి, సహాయ పౌర సమాచార అధికారులు మారినవెంటనే ఈ ప్రభుత్వ కార్యాలయాల సహ చట్టం బోర్డుల్లో పేర్లు, సంప్రదించే ఫోన్ నెంబర్లు మారుస్తారు. కానీ చీరాల ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం సహ చట్టం బోర్డుల్లో మాత్రం బదిలీ, ఉద్యోగ విరమణ చేసిన అధికారుల పేర్లే దర్శనిస్తుండటంతో ప్రజలు అవాక్కవుతున్నారు. నేటికు సహ చట్టం బోర్డులో పాత అధికారి పేరు ప్రదర్శించడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రాధాన్యతమైన సహ చట్టంలో పేర్లు కూడా మార్చలేక పోతున్నారా మండల అధికారులు అని ప్రజలు విమర్శిస్తున్నారు.

తలనొప్పిగా ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీ

చినగంజాం: జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీ అధికారులకు తలనొప్పిగా మారుతుంది. మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుం ఉండగా వాటిలో చినగంజాం పీహెచ్‌సీ పరిధిలోని కొత్తపాలెం, మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం పంచాయతీలకు సంబంధించి ఒక్కొక్క పంచాయతీకి ఒక పోస్టు చొప్పున మొత్తం 3 ఖాళీగా ఉన్న పోస్టులకు ఇప్పటి వరకు 40 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులు గడువు తేదీ ముగియడంతో వైద్యాధికారులు దరఖాస్తులను పరిశీలించి వాటి నుంచి 28 అర్జీలను మాత్రమే పరిశీలన చేశారు. మళ్లీ వాటిలో అర్హులైన వారిని గుర్తించి అర్హతలను బట్టి మార్కులను కేటాయించి ఒక్కొక్క పోస్టుకు ఇరువురు అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేశారు. అయితే స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిడుల మేరకు మూడో అభ్యర్థి దరఖాస్తును సైతం పరిగణలోనికి తీసుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం.

ఆశా పోస్టులు అర్హులకా ? సిఫార్సులకా ?

ఈ నేపథ్యంలో చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా పోస్టులు దక్కేది అర్హులకా లేక అధికార పార్టీ నేతల సిఫారసు చేసిన వారికా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మేము చెప్పిన వారి దరఖాస్తులు కూడా జిల్లా అధికారులకు పంపితే మేము అక్కడ చూసుకుంటాం లే అన్న అధికార పార్టీ నేతల పాచిక పారుతుందా ? లేక అర్హులైన వారిని జిల్లా అధికారులు ఎంపిక చేస్తారా అనే విషయమై వేచి చూడాల్సి ఉంది.

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

చినగంజాం/పర్చూరు(చినగంజాం): యోగా డేను పురస్కరించుకొని స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భారత్ నిర్మాణ్ వలంటీర్ ఏలుమల్లై గోవిందస్వామి అవగాహన కల్పించారు. వృద్ధులకు పలు యోగాసనాలు, ప్రాణామయం వంటి పలు అంశాలను ఆయన వారికి వివరించి వారిచేత స్వయంగా చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి యోగా చాలా ముఖ్యమన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగాను ఆచరిస్తున్నారని చెప్పారు.



చినగంజాంలోని వృద్ధాశ్రమంలో ప్రాణాయామం చేస్తున్న వృద్ధులు

పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామంలో బోడవాడ కోల్డ్ స్టోరేజ్ పక్కన నిర్మాణంలో ఉన్న హైవేపై యోగా వేడుకల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా మాస్టర్ ట్రైనర్, మండల యోగా పర్యవేక్షణాధికారి, ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో నిర్వహించారు. ఎంఈఓ 2 పీ వెంకట రామయ్య మాట్లాడుతూ డాక్టర్ చంద్రశేఖర్ మండలంలోని 2 వేల మంది విద్యార్థిని, విద్యార్థులకు యోగాపై చక్కని అవగాహన కల్పించారని అన్నారు. అనంతరం యోగా గురువును సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీ బ్రహ్మయ్య మొత్తం 300 మంది పైగా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.